ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 12.08.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్‌సభ ఈ మధ్యాహ్నం 12 గంటల వరకు, రాజ్యసభ ఈ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడ్డాయి.
2. ప్రధాన మంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన కింద కేంద్రం ఇప్పటివరకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుమారు 4.12 కోట్ల గృహాలను కేటాయించింది.
3. ఉక్రెయిన్ - రష్యా వివాదాన్ని త్వరగా శాంతియుతంగా పరిష్కరించడానికి భారత్ కట్టుబడి ఉందని, ఈ విషయంలో సాధ్యమైనంత సహకారం అందిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
4. రాబోయే 7 రోజుల్లో ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

-------------------

**PARLIAMENT - ADJOURN**

లోక్‌సభ ఈ మధ్యాహ్నం 12 గంటల వరకు, రాజ్యసభ ఈ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడ్డాయి. లోక్‌సభ ఉదయం 11 గంటలకు సమావేశమైనప్పుడు ప్రతిపక్షాలు బీహార్‌లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ అంశంపై చర్చకు డిమాండ్ చేశాయి. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాల సమయాన్ని నిర్వహించడానికి ప్రయత్నించారు. కానీ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు కొనసాగించారు. దీంతో స్పీకర్ మధ్యాహ్నం 12 గంటల వరకు సభను వాయిదా వేశారు. ఈ గందరగోళం మధ్య, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి చంద్రశేఖర్ పెమ్మసాని ప్రధాన మంత్రి గ్రామీణ ఆవాస్ యోజన - కింద ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రశ్నకు సమాధానమిచ్చారు.

రాజ్యసభలో కూడా ఇలాంటి దృశ్యాలు కనిపించాయి. ఉదయం 11 గంటలకు రాజ్యసభ సమావేశమైనప్పుడు, డిప్యూటీ చైర్మన్ హరివంశ్ జీరో అవర్ నిర్వహించడానికి ప్రయత్నించగా, ప్రతిపక్ష సభ్యులు బీహార్‌లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ, ఇతర అంశాలను లేవనెత్తారు. నాలుగు వేర్వేరు అంశాలపై వివిధ రాజకీయ పార్టీల నుండి తనకు 21 వాయిదా నోటీసులు వచ్చాయని, వాటిలో 11 విచారణలో ఉన్న అంశాలకు సంబంధించినవని ఆయన అన్నారు. నిబంధనల ప్రకారం విచారణలో ఉన్న అంశాన్ని చర్చకు తీసుకోబోమని, అన్ని నోటీసులను తిరస్కరించామని చెప్పారు. నిరసన తెలుపుతున్న సభ్యులు తమ స్థానాలకు తిరిగి వెళ్లాలని డిప్యూటి చైర్మన్ పదే పదే విజ్ఞప్తి చేసినప్పటికి గందరగోళం కొనసాగడంతో సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు.

**NSD**

------------------------

**LS - HOUSES**

ప్రధాన మంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన కింద కేంద్రం ఇప్పటివరకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుమారు 4.12 కోట్ల గృహాలనును కేటాయించింది. లోక్ సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి చంద్రశేఖర్ పెమ్మసాని.. ఇప్పటికే రెండు కోట్ల 90 లక్షల ఇళ్లను నిర్మించామని అన్నారు. గత పదేళ్లలో నరేంద్ర మోదీ ప్రభుత్వం – రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు 2.17 లక్షల కోట్ల రూపాయల కేంద్ర వాటాను అందించిందని అన్నారు.

**NSD**

------------------------

**ECI- FACT CHECK**

బీహార్ లో ఓటర్ల ప్రత్యేక సవరణ జాబితాపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఎంపి రాహుల్ గాంధీ, RJD తో సహా రాజకీయ పార్టీల వాదనలను ఎన్నికల కమిషన్ తిరస్కరించింది. స్వచ్ఛమైన ఓటర్ల జాబితాలు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తాయని సామాజిక మాధ్యమంలో భారత ఎన్నికల సంఘం తెలిపింది. ఈ ప్రత్యేక సవరణ జాబితాకు సంబంధించిన అన్ని పత్రాలను, ఓటర్ల గణన దశలో పొందిన కీలక ఫలితాలను కూడా ఎన్నికల సంఘం సామాజిక

మాధ్యమంలో తెలిపింది. ఈ జాబితాకు సంబంధించిన రోజువారీ బులెటిన్‌లను కూడా కమిషన్ పంచుకుంది. బీహార్‌లో ఓటర్ల ప్రత్యేక సవరణ జాబితాకు సంబంధించిన 10 వేల 570 ఓటర్ల నుండి నేరుగా అందిన 127 ఫిర్యాధులు, అభ్యంతరాలను ఇప్పటి వరకు అధికారులు పరిష్కరించారని ఎన్నికల కమిషన్ తెలిపింది.

**NSD**

**------------------------**

**EVE SHIVRAJ - CROP INSURANCE**

దేశంలో 35 లక్షల మందికి పైగా రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద క్లెయిమ్ నగదు చెల్లింపులు చేశారు. ఇందులో భాగంగా రాజస్థాన్‌లోని 9 లక్షల 70 వేల మంది రైతులకు 1,400 కోట్ల రూపాయల మొత్తాన్ని నిన్న ఝుంఝునులో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ బదిలీ చేశారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పంటల బీమా పథకంలో విస్తృతమైన సంస్కరణలు తీసుకొచ్చిందని, దాని ఫలితంగా ఇప్పుడు పంట నష్టం జరిగినా ప్రతి రైతుకు బీమా క్లెయిమ్ అందుతున్నాయని అన్నారు.

**NSD**

**------------------------**

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

-------------------

**REV PM-ZELENSKYY**

ఉక్రెయిన్ - రష్యా వివాదాన్ని త్వరగా శాంతియుతంగా పరిష్కరించడానికి భారత్ కట్టుబడి

ఉందని, ఈ విషయంలో సాధ్యమైనంత సహకారం అందిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ తో ఫోన్ లో మాట్లాడుతూ మోదీ... ఈ వివాదాన్ని త్వరగా శాంతియుతంగా పరిష్కరించాల్సిన అవసరంపై భారత్ స్థిరమైన వైఖరిని కొనసాగిస్తుందని అన్నారు. ఉక్రెయిన్‌లో యుద్ధం భవిష్యత్తు గురించి చర్చించడానికి వచ్చే శుక్రవారం అలాస్కాలో జరగనున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చర్చలకు ముందు ప్రధానమంత్రి మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడితో మాట్లాడారు.

**NSD**

------------------------

**SHAH - ALL INDIA SPEAKERS CONFERENCE**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ నెల 24న ఢిల్లీ అసెంబ్లీలో రెండు రోజుల అఖిల భారత స్పీకర్ల సదస్సును ప్రారంభిస్తారు. దేశంలో మొట్టమొదట ఎన్నికైన స్పీకర్‌గా విఠల్‌భాయ్ పటేల్ - శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించిన శతాబ్ది స్మారకార్థం ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. విఠల్‌భాయ్ పటేల్ జీవితం ఆధారంగా ప్రత్యేక డాక్యుమెంటరీ ప్రదర్శన స్మారక తపాలా బిళ్ళను విడుదల చేస్తారని - ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తా తెలియజేశారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ సదస్సు ముగింపు సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్, కేంద్ర మంత్రులు, మాజీ లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా పాల్గొంటారు.

**NSD**

------------------------

**IMD WEATHER**

రాబోయే 7 రోజుల్లో ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. పశ్చిమ బెంగాల్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయలలో గురువారం వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో ఈ రోజు అతి భారీ వర్షాలు కురుస్తాయని IMD అక్కడ  రెడ్ అలర్ట్ జారీ చేసింది. బీహార్, ఒడిశా, జమ్మూ కాశ్మీర్, లడఖ్,

జార్ఖండ్, అండమాన్ నికోబార్ దీవులలోని కొన్ని ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

------------------------

**MEA-PAK**

పాకిస్తాన్ నుంచి అణు ముప్పు ఉందన్న పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ వ్యాఖ్యలను మన దేశం తీవ్రంగా ఖండించింది. ఎటువంటి అణ్వస్త్ర బెదిరింపులకు భారత్ లొంగదని ఇప్పటికే స్పష్టం చేశాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు. తన జాతీయ భద్రతను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలను మన దేశం తీసుకుంటుందని  ఆయన అన్నారు. పాకిస్తాన్ అణు కమాండ్, నియంత్రణ సమగ్రత గురించి దీర్ఘకాలికంగా ఉన్న ఆందోళనలను కూడా ఈ పాకిస్తాన్ సైనిక ప్రధానాధికారి ప్రకటన పెంచుతుంది. ముఖ్యంగా ఉగ్రవాద గ్రూపులతో సైన్యానికి సన్నిహిత సంబంధాలు ఉన్నందున ఈ ముప్పు పట్ల ఆందోళనలు ఉన్నాయి.

**NSD**

------------------------

**UIDAI - FACE AUTHENTICATION**

ఆధార్ ఫేస్ అథెంటికేషన్ సిస్టమ్ ఈ నెల 10 నాటికి 200 కోట్ల లావాదేవీలు దాటింది. కేవలం ఆరు నెలల్లోనే లావాదేవీల సంఖ్య 100 కోట్ల నుండి 200 కోట్లకు రెట్టింపు అయింది. ఈ సందర్భంగా ఆధార్ కార్డు CEO భువనేష్ కుమార్ మాట్లాడుతూ... ఇంత తక్కువ సమయంలోనే 200 కోట్ల ఆధార్ ఫేస్ అథెంటికేషన్ లావాదేవీలను చేరుకోవడం ఆధార్ సేవలపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని తెలియజేస్తుందని అన్నారు.

**NSD**

------------------------

**REV. WORLD ELEPHANT DAY**

ఈ రోజు ప్రపంచ ఎనుగుల దినోత్సవం జరుపుకుంటున్నారు. మానవుడు-ఏనుగుల మధ్య సంఘర్షణను తగ్గించడం అనేది ఈ సంవత్సరపు ఇతివృత్తంగా ఉంది. కర్ణాటకలో అత్యధికంగా దాదాపు 6 వేల 400 అడవి ఏనుగులు ఉన్నాయి.

**NSD**

**------------------------**

**CLOSING**

ఆకాశవాణి జాతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటా 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

---------------------------

**PARLIAMENT - ADJOURN**

The Lok Sabha has been adjourned till 12 noon, while the Rajya Sabha till 2:00 PM following opposition parties' uproar over various issues. When the Lok Sabha met at 11:00 AM, the opposition parties raised the issue of Special Intensive Revision of electoral roll in Bihar and demanded discussion on it. The Lok Sabha Speaker Om Birla tried to run the Question Hour but the opposition members started sloganeering and continued with their protest following which, the Speaker adjourned the House till 12:00 noon. Amid the noisy scene, Minister of State for Rural Development Chandra Sekhar Pemmasani replied to a question related to construction of the Houses under Pradhan Mantri Awaas Yojana - Gramin.

Similar scenes were witnessed in the Rajya Sabha also. When the Rajya Sabha assembled at 11:00 AM, Deputy Chairman Harivansh tried to conduct Zero Hour, the opposition members raised the issue of Special Intensive Revision of electoral roll in Bihar and other matters. He said that he had received 21 adjournment notices from different political parties on four different issues, of which 11 are related to matters which are sub-judice. He said, as per rules the matter which is sub-judice will not be taken up for discussion and disallowed all the notices. He repeatedly appealed to the protesting members to go back to their seats and allow the House to take up Zero Hour. As the pandemonium continued, the Deputy Chairman adjourned the House till 2:00 PM.

**LS - HOUSES**

The Center has allocated 4.12 crore houses to states and Union territories under the Pradhan Mantri Awas Yojana - Gramin so far. Replying to a supplementary during Question Hour, Minister of State for Rural Development Chandra Sekhar Pemmasani said that two crore 90 lakh houses have already been constructed. He said, in the last ten years, the Narendra Modi government has provided 2.17 lakh crore rupees as central share to States and UTs in comparison to 66 thousand crore rupees during UPA government.

**REV PM-ZELENSKYY**

Prime Minister Narendra Modi said that India is committed to the early and peaceful resolution of Ukraine - Russia conflict and will make every possible contribution in this regard. Holding a telephonic conversation with President of Ukraine Volodymyr Zelenskyy, Prime Minister said India's consistent position on the need for an early and peaceful resolution of the conflict. In a social media post Mr Modi said India remains committed to making every possible contribution in this regard, as well as to further strengthening bilateral ties with Ukraine. Prime Minister Modi also heard Mr Zelenskyy's perspectives on recent developments.

Prime Minister Modi spoke to President of Ukraine, ahead of US President Donald Trump and Russian President Vladimir Putin talks, which will be held in Alaska on next Friday to discuss the future of the war in Ukraine. Mr Trump announced the meeting on social media and it was later confirmed by a Kremlin spokesperson, who said the location was quite logical given Alaska's relative proximity to Russia.

**REV. WORLD ELEPHANT DAY**

Mitigation of human-elephant conflict will be the focus of World Elephant Day celebrations. With around 6400 strength, Karnataka has the highest wild elephant population. Bandipur Tiger Reserve tops the density with 1116 elephants with a density of 0.96 elephants per square kilometre. The Karnataka forest department has been initiating steps to mitigate conflict between elephants and humans. More from our Correspondent:

**[V/C - SUDHINDRA]**

***In Chamrajnagar National highway 67 passing through Bandipur national park a person who stepped out of the car to take photos of the wild elephant was attacked by a wild elephant. This video went viral yesterday, making us think about human elephant conflict. Karnataka forest minister Eeshwar Khandre has informed that this year alone 13 people were killed by elephants. The forest area is decreasing leading to the increase in the conflict. The minister has said that Forest department petrol will be introduced on highways to prevent people stepping out of their vehicles and dedicated elephant parks are planned to prevent them from coming out into human habitations. Sudhindra Akashvani News Bengaluru***

**UIDAI - FACE AUTHENTICATION**

Aadhaar Face Authentication System has hit a major milestone, crossing 200 crore transactions as of August 10, 2025. The number of transactions doubled from 100 crore to 200 crore in just six months. Speaking on the achievement, the CEO of UIDAI, Bhuvnesh Kumar said, reaching 200 crore Aadhaar Face Authentication transactions in such a short time underlines the trust and confidence that both residents and service providers have in Aadhaar's secure, inclusive, and innovative authentication ecosystem. He added that the journey itself is a testament to its scalability and the country's digital readiness.

Face Authentication System allows people to verify their identity instantly using just their face no need for documents or physical contact. It's secure, fast, and can be used anytime, anywhere. It's helping people across India, from remote villages to busy cities, access services more easily. Unique Identification Authority of India (UIDAI), the organization behind Aadhaar, has been working closely with government departments, banks, and service providers to promote the use of face authentication.

**SHAH - ALL INDIA SPEAKERS CONFERENCE**

Union Home Minister Amit Shah will inaugurate a two-day All India Speakers Conference on 24th of this month at the Delhi Assembly in the national capital. The conference is being organized to commemorate the centenary year of Vitthalbhai Patel assuming the office of Speaker of the

Central Legislative Assembly as the first elected speaker in the country.

Delhi Assembly Speaker Vijender Gupta informed that an exhibition, a special documentary and a commemorative postage stamp will be launched based on Vitthalbhai Patel's life, parliamentary contribution and role in the freedom struggle. He added that Lok Sabha Speaker Om Birla will preside over the closing session of the Conference. The keynote speakers at the event include Rajya Sabha Deputy Chairman Harivansh Narayan Singh; Union Ministers Gajendra Singh Shekhawat and Kiren Rijiju; former Lok Sabha Speaker Meira Kumar; Delhi Lieutenant Governor Vinai Kumar Saxena and Delhi Chief Minister Rekha Gupta.

**IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall over Uttarakhand and Himachal Pradesh during the next 7 days. More from our correspondent:

**(V/C- ISHANI)**

***According to IMD, heavy to very heavy rainfall over Sub-Himalayan West Bengal, Sikkim, Arunachal Pradesh, Assam and Meghalaya is expected till Thursday. The IMD has issued red alert for extremely heavy rainfall in these states along with Uttarakhand and Himachal Pradesh today. The weather agency also predicted very heavy rainfall at isolated places over Bihar, Odisha. The weather agency further said that thunderstorm accompanied with gusty winds is expected at isolated places over Bihar, Jammu and Kashmir, Ladakh, Jharkhand and Andaman and Nicobar islands today. Meanwhile, Delhi-NCR received rainfall in the early hours today. ISHANI YADAV, AKASHVANI NEWS, DELHI.***

The Election Commission has rejected claims of political parties including Congress Leader Rahul Gandhi, RJD on Special Intensive Revision (SIR). In a series of Fact Checks on Social media, the poll body said that pure electoral rolls strengthen democracy. It also shared all documents related to SIR and its key findings of the enumeration phase. The commission also shared its daily bulletins related to SIR in Bihar. The Election Commission said that 127 claims and objections out of 10 thousand 570 received

directly from electors related to SIR in Bihar, have been disposed of by officials so far.

India has strongly condemned the remarks of Pakistani Army Chief Asim Munir on potential Nuclear threat. In a statement, spokesperson of the Ministry of External Affairs, Randhir Jaiswal has said that India has already made it clear that it will not give in to any nuclear blackmail. He said that New Delhi will continue to take all steps necessary to safeguard its national security.